




హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకుంటున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, చిరుమర్తి లింగయ్య



సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకుంటున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి



మ్యానిఫెస్టో కార్యక్రమానికి హాజరై సంతకం చేస్తున్న ప్రభుత్వ విప్ సునీత



మ్యానిఫెస్టో కార్యక్రమానికి హాజరైన భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

## బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మరింత అభివృద్ధి

- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు జరుగుతున్నాయని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం భువనగిరి మండలం వీరవెల్లికి చెందిన 60 మంది, ఆకుతోటభావితండాకు చెందిన 40 మంది బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో నల్ల నర్సింహ, నల్ల నవీన్, బీరకాయల భిక్షపతి, నల్లమోహన్, మారెడ్డి బాల్‌రెడ్డి, రేగు శివ, రేగు లింగస్వామి, ఆముదాల అంజిరెడ్డి, గాదరాజు వెంకటేశ్, బుగ్గ మహేశ్, శ్రీనివాస్‌నాయక్, నర్సింహ, కేతావత్ లక్ష్మణ్, పాడ్య సాగర్, కేతావత్ కృష్ణ, ధీరావత్ హరియా, ముడావత్ భాస్కర్, ప్రకాశ్, బాలు, మెగావత్ హేమల్, కేతావత్ రాజు, సంజీవ, గుగులోతు లింగం, రవి, చందర్, తరుణ్, లాలు, దేవేందర్ ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, కంచర్ల రామకృష్ణారెడ్డి

# అభివృద్ధికి మద్దతుగా బీఆర్ఎస్‌లో చేరికలు

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- మునీరాబాద్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

బొమ్మలరామారం, అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మద్దతుగానే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మునీరాబాద్‌కు చెందిన 120 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అవినీతికి కేరాఫ్‌గా నిలిచిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులకు సీఎం కుర్చీ మీద ధ్యాస తెలంగాణ ప్రజల మీద, అభివృద్ధి మీద లేదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదిరెడ్డి హారికాలక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీపతి బాలయ్య, మండల నాయకుడు తొంట సత్యనారాయణ, ఉప సర్పంచ్ చందర్‌నాయక్, యూత్ అధ్యక్షుడు అరిగె మహేశ్, బూత్ కన్వీనర్ శేఖర్‌గౌడ్, కృష్ణ, బాబుగౌడ్ పాల్గొన్నారు.

### ప్రతిపక్షాల దిమ్మతిరిగేలా మేనిఫెస్టో

యాదగిరిగుట్ట : ప్రతిపక్షాల దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మేనిఫెస్టోను ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో మోటకొండూర్ మండలం ఆరెగూడేనికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు బోనగిరి రాజు, కొల్లూరి నాగరాజు, బీఎస్పీ సీనియర్ నాయకుడు కొల్లూరి శ్రీహరి, బీజేపీ నాయకుడు కొల్లూరి ప్రశాంత్, కాంగ్రెస్ నాయకుడు కొల్లూరి రామనర్సయ్య ఆధ్వర్యంలో 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో అమలుకాని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణలోనే అమలవుతున్నట్లు గుర్తుచేశారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పైళ్ల పాండురంగారెడ్డి, వార్డు సభ్యుడు కొల్లూరి గణేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గాజుల మల్లేశం, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు కొల్లూరి శ్రీను, నాయకులు బొల్ల సిద్ధులు, బరిగెల వెంకటేశ్, మహేందర్, శ్రీకాంత్, నర్సింహ, కరుణాకర్, బాబు పాల్గొన్నారు.

### బేగంపేట నుంచి చేరికలు

రాజాపేట : మండలంలోని బేగంపేటలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బద్దం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ జెల్ల భిక్షపతిగౌడ్, బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు మోత్కుపల్లి ప్రవీణ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భోగ హరినాథ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నీల బాలకృష్ణ, కటకం స్వామి, డొంకెన మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా లక్ష్మీనరసింహుడికి నిత్యారాధనలు



యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహుడి నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, అక్టోబర్15 : యాదగిరిగుట్ట లక్ష్మినరసింహస్వామి దివ్యక్షేత్రంలో స్వామి, అమ్మవార్లకు నిత్యారాధనలు శాస్త్రోక్తంగా సాగాయి. ఆదివారం తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో నారసింహుడు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖమండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులకు సువర్ణ పుష్పార్చనలు జరిపించారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవ మూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవసేవ జరిపారు. అనంతరం కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణతంతు చేపట్టారు. సుమారు గంటన్నరకు పైగా కల్యాణ తంతు జరిపారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు నిర్వహించారు. రాత్రి స్వామివారికి తిరువారాధన చేపట్టి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన జరిపారు. రాత్రి ప్రధానాలయ ముఖ మండపంలో ప్రతిష్ఠామూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చన జరిగాయి. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. అనుబంధ ఆలయం శివాలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా జరిగాయి. తొలి రోజు అమ్మవారు పర్వత వర్ధినీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. సుమారు 15 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ. 21,48,802 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ గీత తెలిపారు. అలాగే లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్–2024ను ఆలయ ఈఓ గీత, అనువంశికధర్మకర్త నరసింహమూర్తి ఆవిష్కరించారు. సోమవారం నుంచి ఆలయ కౌంటర్లలో విక్రయించనున్నట్లు తెలిపారు.



యాదగిరిగుట్ట ప్రధానాలయంలో భక్తుల రద్దీ

## సీఎం కేసీఆరే తెలంగాణకు శ్రీరామరక్ష



కాంగ్రెస్ కుటుంబాలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- కురుమర్తికి చెందిన 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

కట్టంగూర్, అక్టోబర్ 15 : సీఎం కేసీఆరే తెలంగాణకు శ్రీరామరక్ష అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కురమర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు ఎంపీటీసీ బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. గత తొమ్మిదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. బూటకపు హామీలతో అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నాయకులు పగటికలలు కంటున్నారన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్‌ను మూడోసారి ఆశీర్వదించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో నర్సింగ్ లింగయ్య, ఇంద్రకంటి సైదులు, ఇంద్రకంటి లవకుమార్, ఇంద్రకంటి అంజయ్య, కన్నయ్య, సతీశ్, జానపాటి యాదయ్య, సిరికొండ లింగయ్య, కొంపల్లి రామకృష్ణ, రాములు, మైలా వీరయ్య, మారయ్య, రాజు, నర్సింహ, యల్లయ్య, వాడపల్లి రమేశ్, మాదగోని నాగరాజు, చల్లా సతీశ్ ఉన్నారు. కార్యక్రమంలో చల్లా శ్రీను, తులసయ్య, నర్సింగ్ రమేశ్, శంకర్, ఇంద్రకంటి కుమార్ పాల్గొన్నారు.